కథల పోటీలో కన్సొలేషన్ బహుమతి

రూ.500/– పొందిన కథ

*

# రవీంద్ర భారతిలో డాన్సు ప్రోగ్రాం చూడగానే నేనూ మావారూ, మాకారువైపు నడిచాం.

ఆయన డ్రైవింగ్ సీట్లో కూర్చుని నాకోసం ఇవతలి తలుపు తెరిచారు. ఒకడుగు లోపలికి పెట్టిన నాకు 'ఆంటీ' అంటూ ఎవరో పిలిచినట్లయింది.

ఎక్కే ప్రయత్నం మానుకుని వెనక్కి తిరిగి చూసాను.

నాకు కొంచెం దూరంలో నిల్చున్నది జ్యోతి.

ఎన్నో రకాల భావాలు నాలో కలగాపులమై, ఏ రకమైన ఎక్స్‌ప్రెషన్ కూడా నా ముఖంమీదికి రాలేకపోయింది.

విజయలక్ష్మీ మురళీధర్



ఆమెలో మటుకు, నన్ను చూసినందుకు సంతోషపడుతున్న భావం, ఎన్నెన్నో మాట్లాడాలని వున్నట్లు ముఖం పెట్టింది.

గుమ్మ్కున వెనుదిరిగి కారెక్కేసాను.

ఆయన కారుని స్టార్టుచేసారు.

అలా వచ్చేయకుండా ఏదో ఒకటి మాట్లాడి వుండ వలసిందేమోననిపించింది.

మనసంతా ఎలాగో వుంది నాకు. చాలా రోజుల తరువాత జ్యోతి కనిపించినందుకు సంతోషపడాలని వుంది. ఆమె చేసిన మోసానికి దూషించాలని వుంది. ఆ చెంపా ఈ చెంపా వాయించాలని వుంది.

కానీ ఎక్కడ! సమయం ఏదీ!

మళ్ళీ కనిపిస్తుందో లేదో?

సైలెంట్‌గా కూర్చుని వున్న నావేపు తిరిగి "ఆ అమ్మాయితో ఏమీ మాట్లాడలేదే?" అడిగారు ఆయన.

నిజానికి నా దగ్గర జవాబులేదు. మౌనంగా వుండిపోయాను. సమర్థం చేసుకుంటారు కాబట్టే ఇంకేం ప్రశ్నలు వేయలేదు.

* * *

ఇంటికి చేరిన నేను చీర కూడా విప్పకుండా మంచం మీద వాలిపోయాను. చికాకుగా వుంది. షోకేస్‌లో వున్న కిట్టు ఫోటో మీద పడింది నా దృష్టి. అది కిట్టూకి మూడేళ్ళు వున్నప్పుడు తీసిన ఫోటో. నాకెంతో ఇష్టం.

మూడేళ్ళప్పుడు వుండే ముద్దు ముద్దు చిరిచినవ్వులు నవ్వుతూ బొద్దుగా ఎంతో బావున్నాడు. వాడంటే నాకు ప్రాణం. అందుకే ప్రాణంతో సమానమైన ఆ ఫోటోని నా బెడ్‌రూమ్‌లోనే పెట్టుకున్నాను . రోజుకో పదిసార్లయినా చూస్తాను దానివైపు.

కిట్టు అంటే కృష్ణ, నా తమ్ముడు. వాడికి ఇప్పుడు పాతికేళ్ళు వచ్చినా కూడా నేనే పెంచాను కాబట్టి, వాడు నాకెప్పుడూ ఆ మూడేళ్ళనాటి ప్రాయంలో నా చేతుల్లో ఆడుకుంటున్నట్లే కనిపిస్తాడు.

అలా ఆ ఫోటోని చూస్తున్నకొద్దీ జ్యోతి కూడా గుర్తువచ్చి గుండెల్లో బాధ సుడులు తిరిగిపోతోంది.

ఆ రోజులు ఎంత బావుండేవి. కృష్ణ స్నేహితులూ, పెళ్ళి చేసుకోవాలనుకున్న జ్యోతులంతో ఇల్లు కళ కళలాడుతూ వుండేది.

రాక్షసి. అంతా సర్వనాశనం చేసేసింది. ఆ జ్యోతి మూలానే నా తమ్ముడు దేశాలు పట్టి నాకు దూరం అయిపోయాడు. నా స్వంత బిడ్డలా పెంచిన నా తమ్ముడు నాతోలేని జీవితం మోడువారి నట్టయిపోయింది.

అంతటికీ కారణమయిన జ్యోతిని చూసినందుకు మనసంతా వికలమయింది.

కిట్టుకి మూడేళ్ళు వున్నప్పుడే యాక్సిడెంట్‌లో అమ్మానాన్నా పోయారు. మామయ్య మమ్మల్ని చేరదీసాడు. నేను పుట్టినచాలా ఏళ్ళకి పుట్టిన కిట్టూ అతిగారాబంగా పెరుగుతుండేవాడు. అమ్మా నాన్నా లేని లోటు వాడికి తెలియనీయకుండా వాడిని నా గుండెల కదుముకుని, నా బాధని పక్కకి నెట్టి వాడికోసమే బతికాను.

మామయ్య మంచివాడు కాబట్టే మమ్మల్ని మంచి చదువులు చదివించాడు. పెద్దదాన్నయిన నాకు మంచి సంబంధం చేసాడు. కిట్టూ కూడా నాతోనే వుండేవాడు.

అవి వాడు కాలేజీలో చదువుతున్న రోజులు.

ఓ రోజు, జ్యోతిని తీసుకువచ్చి పరిచయం చేసాడు.

పేరుకి తగ్గట్టే జ్యోతిలా వెలిగిపోతోంది. ఆ అందం అచ్చెరువు చెందేలా వుంది. వారుండేది మా కాలనీలోనేనట. అప్పటి నుండీ రోజూ వస్తుండేది జ్యోతి మా ఇంటికి.

రోజు రోజుకీ వారిరువురి స్నేహం పెరగడం గమనిస్తూనే వున్నాను నేను. వారలా వుండటం నాకోవిధంగా రిలీఫ్‌నే ఇచ్చింది. వాడికీ నాకూ కూడా నచ్చే అమ్మాయేకదా కావల్సింది. వేరే వెతకక్కర లేకుండానే తటస్థపడింది జ్యోతి.

అప్పుడప్పుడు వాళ్ళిద్దరితోపాటూ భార్గవ అనే కుర్రాడు కూడా వస్తుండేవాడు. వీళ్ళలా అతిగా మాట్లాడకుండా నెమ్మదిగా వుండేవాడు. చాలా బుద్ధిమంతుడని ముందు రోజే పసిగట్టాను.

జ్యోతీ వాళ్ళింట్లో ముందురూము అద్దెకి తీసుకుని చదువుకుంటున్నాడట.

జ్యోతికి తల్లిలేదు. తండ్రి ఏదో బిజినెస్ చేసుకుంటున్నాడు. నేను చూపించే ఆత్మీయతకి ఆంటీ, ఆంటీ అంటూ నా చుట్టూ తానే తిరిగేది. మా ఇంట్లో ఒక మనిషయిపోయింది.

జ్యోతిని చేసుకుంటానని కిట్టూ సిగ్గుపడుతూ చెప్పినప్పుడు నేనూ మా వారూ నవ్వుకున్నాం.



### శిక్ష

"రెండు పెళ్ళిళ్ళు చేసుకున్న వ్యక్తికి ఎలాంటి శిక్ష వేస్తారు?" అడిగాడు గోపి లాయర్ రంగనాథ్‌ని.

"వేరేశిక్ష ఎందుకు? ఆ ఇద్దరు భార్యలే వాడికి పెద్ద శిక్ష..." అన్నాడు లాయర్ రంగనాథ్.

డి.పి.సత్యమూర్తి (వా॥ దేవుపల్లి)

మేము మా సమ్మతిని తెలుపగానే వాడు ఆనందం పట్టలేకపోయాడు. నా కళ్ళు చెమ్మగిల్లాయి. నాక్కావలసింది వాడు సంతోషంగా వుండటమే కదా!

* * *

ఇలా మేము జ్యోతిని అడగడానికి వెడుతున్నాం అని తెలియగానే మా వీధిలోని కొందరు పెద్దలు వచ్చేసి, బాగా ఆలోచించుకోండి ఆ పిల్లతల్లి పదేళ్ళ క్రితం ఎవడితోనో లేచిపోయింది అని హెచ్చరించారు మమ్మల్ని.

ఎవడితోనో లేచిపోయింది అనే కంటే భర్తని వదిలి ఇంకొకరిని చేసుకుంది అని చెప్పివుంటే వీళ్ళ సొమ్మేం పోయింది అనిపించింది నాకు మటుకు.

నిజానికి మేము అంతగా ఆలోచించలేదు ఆ విషయం మీద. అవసరం అనిపించలేదు.

అందరిలాగే నేనూ మామూలుగా ఆలోచిస్తే నా ప్రత్యేకత ఏముంటుంది? నేను నమ్మే సిద్ధాంతాలకి అర్థం ఏదీ? మిగతా వారికంటే నా ఆలోచనలు కొంచెం వున్నతంగా వుంటాయన్న గర్వం కొంతవుంది నాకు. కానీ నేను ఏనాడూ ఎవరికీ చెప్పుకోలేదు. కానీ ఆ ఔన్నత్యాన్ని చూపించుకునే అవకాశం దానంతట అదే ఈ రూపాన వచ్చిందనిపించింది.

తల్లి మంచిది కాదు కాబట్టే జ్యోతికి కూడా మంచి ఫ్యూచర్ వుండకూడదు అని నిర్ణయించేసింది సమాజం.

ఎంత అన్యాయం!

ఆ అమ్మాయి అంతటి శిక్షననుభవించేంత పాపం ఏమీ చేయలేదు. ఆ సంగతే గట్టిగా కిట్టూకి కూడా చెప్పాను.

వాడు ఒప్పుకున్నాడు.

అలా సెటిల్ చేసాను వారిపెళ్ళి.

కిట్టూ పోస్ట్ గ్రాడ్యుయేషన్ అయిపోయి వుద్యోగం దొరకగానే పెళ్ళి అనుకున్నాం.

జ్యోతి కూడా తన చదువుని కొనసాగించింది.

* * *





## పెళ్ళయ్యాక

మూర్తి, సీత పార్కులో మాట్లాడుకుంటున్నారు.

"నన్ను పెళ్ళిచేసుకుంటే నీ కష్టాల్లో పాలు పంచుకుంటా" అంది సీత

"చూడు సీతా! నాకసలు కష్టాలే లేవు. హాయిగా బ్రతుకుతున్నా" అన్నాడు మూర్తి.

"నిజమే కావచ్చు. కానీ నే చెప్పేది మన పెళ్ళయ్యాక.." అంది సీత.

—డి.పి.సత్యమూర్తి (వా॥ దేవుపల్లి)

"ఆంటీ, ఆంటీ, గట్టిగా పిలుచుకుంటూ లోపలికి వచ్చింది జ్యోతి.

ఆమె గొంతు చూస్తే ఏదో కంప్లెయింటు తెచ్చినట్లుంది.

వీళ్ళ గిల్లికజ్జాలు కాదుగానీ, సముదాయించడం ప్రతిసారీ నా వంతయిపోయింది.

ఆమె ముఖం చూస్తే అదేదో పెద్ద క్రైములాగ కనిపించింది. చేతుల్లో ముఖం పెట్టుకుని వెక్కివెక్కి ఏడుస్తోంది.

ఏమయిందంటూ ఆశ్చర్యంగా ఆమె చేతుల్ని విడదీశాను. అసలే నాజూగ్గా వుండే ఆమె ఎర్రగా కందిపోవడం చూసి జాలేసింది.

"కాలేజీకి లేట్ అవడంతో రెండు మూడు సార్లు భార్గవ మోటార్ బైక్‌మీద లిఫ్ట్ తీసుకున్నాను. కిట్టూ నాతో మాట్లాడటం మానేశాడు. భార్గవ నాకు అన్నయ్యలాటివాడు. అతనితో కాలేజీకి వెళ్ళడం తప్పా ఆంటీ!" మళ్ళీ భోరున ఏడ్చింది.

"ఓస్ ఇంతేనా? డోంట్ వ ర్రీ. అలా ఏడవకు. నేను కిట్టూని కసుర్కుంటాను" అన్నాను.

అయినా ఇంత సంకుచితంగా నా తమ్ముడు ఆలోచిస్తాడంటే నమ్మలేకపోయాను.

అదే ప్రశ్న వేసేసరికి ఫక్కున నవ్వేశాడు వాడు.

అది నాకు పెద్ద రిలీఫ్.

* * *

ఎస్.ఎస్.సి అయిపోగానే, ఏనాటో స్టేట్స్‌లో రీసెర్చికోసం అప్లయిచేసిన దానికి సీటు వచ్చినట్లు లెటరు వచ్చింది కిట్టూకి.

కానీ, నేను, ఇక్కడే ఏమైనా చేయమని, నా కంటికి ఎదురుగా వుండమనగానే ఒప్పుకున్నాడు.

పెళ్ళి కూడా దగ్గరపడింది.

* * *

ఇన్విటేషన్ కార్డ్ సెలెక్ట్ చేయి అంటూ వాటి షాపులో కెళ్ళిన నేను ఆశ్చర్యపోయాను.

దిగాలుగా కూర్చున్నాడు.

మాట్లాడిస్తే ఉదాసీనంగా కూర్చున్నాడు.

ఆఖరికి "ఫర్‌గెట్ ఎబౌట్ ది మేరేజ్" అన్నాడు.

బాంబు పేలినట్లయింది నాకు.

అయోమయావస్థలో కాస్సేపు మౌనంగా వుండిపోయాను.

అసలు సంగతి చెప్పాడు.

నా నోట మాట రాలేదు.

'జ్యోతి, భార్గవ అక్రమ సంబంధం పెంపొందించుకున్నారు. జ్యోతి తల్లి కూడా కాబోతోంది. అలాటి అమ్మాయిని పెళ్ళెలా చేసుకోమంటావు?' అని నా కిట్టూ దీనంగా అడుగుతుంటే కడుపు తరుక్కుపోయింది నాకు.

ఆ వార్త విన్న నా గుండెలు మెలికలు తిరిగిపోతోంటే విపరీతమైన బాధ కలిగింది.

అంతే మరో వారం తిరక్కుండానే కిట్టూ, నా ప్రాణం, అమెరికా వెళ్ళిపోయాడు.

ఆపే ప్రయత్నం కూడా చేయలేకపోయాను.

జ్యోతిమీద నా అసహ్యం పెరిగిపోయేటట్లు కిట్టూ వెళ్ళిపోయిన రెండు రోజులకే భార్గవ జ్యోతిల పెళ్లి శుభలేఖ నందుకున్నాను.

నా కడుపు భగ్గున మండిపోయింది.

నిజానికి ఆ పిల్ల కుటుంబానికి అంత మంచి పేరు లేదని తెలిసి కూడా పెళ్ళికి ఒప్పుకున్నాను. నా ఔన్నత్యాన్ని అవహేళన చేసింది. నా తమ్ముడిని నాకు దూరం చేసింది.

'భార్గవ నాకు అన్నయ్యలాటివాడు' అన్న ఆమె మాటలు నాకు ఇంకా ఇంకా గుర్తుకివచ్చి వాంతి వచ్చేంత పనవుతుంది ఇప్పటికీ.

అందుకే ఎవరైనా ఇంకొకరిని 'అన్నయ్య' 'చెల్లీ' అంటూ లేని వరుసలూ సంబంధాలు కలుపుకుంటే కసురుకుంటాను.

స్నేహాన్ని స్నేహంగా చెప్పుకోలేని బలహీనులంటే అసహ్యం నాకు.

నా కిట్టూ మూడేళ్ళనాడు తీయించుకున్న ఫోటోయే ఆసరా అయింది నాకు.

జ్యోతిని తలచుకోవడమే మహాపాపం అనుకుని ఆమెని మరచిపోడానికే ప్రయత్నించాను.

ఆ రోజు ఆమె మళ్ళీ కనిపించింది గతంలో జరిగినవ ప్నే మళ్ళీ కొత్తగా జీవం పోసుకుని ఎదుటపడ్డాయి.

* * *

ముందురోజు కలిగిన మనస్తాపానికి లంఖణాలు చేసినదానిలా నీరసపడిపోయాను.

ఏమీ తినబుద్ధి కూడా కాలేదు.

ఫోను మోగింది. వెంటనే రిసీవు చేసుకున్నాను.

"ఆంటీ, నేను జ్యోతిని."

రిసీవరు పెట్టేద్దామనుకున్నాను.

పెట్టేయ లేకపోయాను.

"నేను సాయంత్రం మిమ్మల్నొకసారి కలుస్తాను ఆంటీ."

మౌనంగా వుండిపోయాను.

అవతల ఫోను పెట్టేసింది.

బహుశ నేను అంగీకరించాననే అనుకుంటోందేమో!

నేనెందుకు ఏమీ మాట్లాడలేకపోయానో నాకే అర్థం కాలేదు.

సాయంత్రం వల్లబడే వేళకి లాన్‌లో కుర్చీలు వేయించుకు కూర్చున్నాను. చీటికీ మాటికీ గేటు వైపు చూస్తున్నాను.

అలా ఎందుకు చూస్తున్నాను అని నాలో ఉద్భవించిన ప్రశ్నకి జవాబు దొరకగానే సిగ్గుగా అనిపించింది.

ఛీ ఛీ, నేను అమితంగా అసహ్యించుకునే పిల్లకోసం ఎదురు చూడటం ఏమిటి?

న్యూస్ పేపరు తిరగేయడం మొదలుపెట్టాను.

గేటు చప్పుడైంది.

జ్యోతి గేటు తెరుచుకుని వస్తోంది.


పేపరు వెనకనించి దొంగ చూపులు చూసాను, ఆమెలో వచ్చిన మార్పులు గమనిద్దామని.

దూరం నించి ఆ పచ్చిక బయలులో నడచివస్తున్న ఆమె హుందాగా వుంది.

కొంచెం వళ్ళు కూడా చేసిందేమో ఇంకా నిండుగా అందంగా వుంది.

నాకు దగ్గరగా వచ్చేసింది. పేపరుని దించేసి ఆమె కళ్ళలోకి సూటిగా చూసాను. వీలయినంత కోపాన్ని ప్రదర్శిస్తూ.

ఆమె మాత్రం చిరునవ్వు నవ్వి నా అనుమతీ ఆహ్వానం లేకుండానే ఎదురుగా వున్న గార్డెన్ ఛెయిర్‌లో కూర్చుంది.



"ఏం ఇలా వచ్చావు?"

"రా కూడదా అంటే?"

"మన మధ్య ఇంకేం సంబంధం మిగిలిందని?"

"మిగిలిందనే అనుకుంటున్నాను."

సిగ్గు లేకపోతే సరి, ఎలా జవాబిస్తోందో ఒళ్ళుమండిపోయింది నాకు.

"బావున్నారా అంటే?"

కొరకొరా చూసాను ఆమె వైపు. అలా నేను చూస్తే ఆమె బాధపడుతుందని నాకు తెలుసు. ఆమె మీద వున్న కోపం ఆమెని హింసించమని ప్రేరేపిస్తోంది నన్ను.

"బాగా వుండేది, హాయిగా వుండేది బాధపెట్టేవాళ్ళు బాధపడేవారు కాదు."

"మీకు నా మీద చాలా కోపంగా వుందికదూ!"

"తెలిసీ ఎందుకు అడగటం?"

"ఆ కోపాన్ని పోగొట్టాలనే వచ్చాను."

"మోసం చేసేవారి మీద కోపం వస్తుందేకానీ ప్రేమపుట్టుకురాదు." మొండిగా సమాధానమిచ్చాను.

కాని ఆమె లొంగలేదు. బెంగలేదు. కోపం పోగొట్టాలని అంటుందేమిటి? నా కోపం పోగొట్టటానికి ఏ ఆయుధం వుంది ఆమె దగ్గిర.

"నేను మిమ్మల్ని మోసం చెయ్యలేదు అని తెలియచేయడానికే వచ్చాను."

"నోమ్మయ్. నవ్వుతుంది లోకం."

జ్యోతి ఏ గుండె నిబ్బరంతో అలా సమాధానాలిస్తోంది అంతుబట్టలేదు.

"లోకం గురించి పట్టించుకోవడం ఎప్పటి నుంచీ మొదలెట్టారాంటే?"

అవును ఎందుకలా మాట్లాడాను? అయినా ఈమె ఎందుకిలా మాటకి మాట పెంచుతోంది.

"విన్నవన్నీ నిజమని మీరూ అనుకున్నారన్న మాట."

"అయినా మూడేళ్ళనాటిమాట, ఇప్పుడెందుకు ఎత్తుతావు? నా మూడ్ పాడుచేయడానికి కాకపోతే?" ఆమె ఏం చెబుతుందో వినాలన్న కుతూహలం వున్నా కూడా అలా అన్నాను.

"లేదు. మీకు నిజం తెలియాలి."

"నీ మొహం నువ్వేం చెబుతావు? నీకు తెలియని ఓ నిజాన్ని నువ్వే తెలుసుకుంటే మంచిది నీ తల్లి చరిత్ర విన్నాక కూడా విశాల హృదయంతో సిట్యుయేషన్ని అర్థం చేసుకుని నిన్ను నా తమ్ముడికి చేసుకోవాలనుకున్నాను."

అలా నా గొప్పలు నేనే చెప్పుకుంటుంటే ఎందుకో ఔన్నత్యపు మెట్లమీది నించి జారిపోతున్నానేమో అనిపించింది. కానీ ఇన్నాళ్ళూ నాలో మగ్గిపోయిన ఆగ్రహావేశం ఇలా బయటపడుతోందని నాకు తెలుసు.

"అంటే, మీరు అనవసరంగా ఆవేశపడుతున్నారు. నే చెప్పేది నిదానంగా వినండి." ముఖం సీరియస్‌గా పెట్టి అంది.

నన్నే ఎత్తిచూపిస్తున్న ఆమెని గెంటేయాలన్నంత కోపం వచ్చింది.

"అయితే ఇప్పుడేమిటంటావ్?" అసలు దేనికి వచ్చావ్ అన్నట్టుగా అడిగాను.

"జరిగిన దాంట్లో నా తప్పేమీ లేదు అంటే." దీనంగా నావైపు చూస్తూ అంది.

"అయితే కృష్ణదే తప్పంటావా?"

అవునన్నట్టు తలవూపింది.

ఆమే కనక తల ఎత్తివుంటే నా కళ్ళలో నిప్పులు చెరుగుతున్నాయన్న సంగతిని గమనించేది.

సంగనాచి, ఇంత నాటకమాడి తప్పంతా అమాయకుడైన నా తమ్ముడిమీదికి నెట్టేస్తోంది. నేనూరుకోదలుచుకోలేదు.

"భార్గవని చేసుకుంటున్నట్టు కార్డు కూడా అందించే."

"అవును మేమిద్దరం పెళ్ళి చేసుకున్నాం."

"ఏది అన్నయ్యలాంటి భార్గవని..." హేళన నిండివుంది నా మాటల్లో.

ఇబ్బందిగా మొహం పెట్టింది.

"పిల్లలెంత మందో?"

"ఒక బాబు."

ఏమనుకుందో తిన్నగా సమాధానం చెప్పింది.

"వయసెంత?" ఆ ప్రశ్నకి ఆమె ఇచ్చే జవాబులో నాకు కావల్సింది వుంటుందని నాకు తెలుసు.

"మూడున్నర ఏళ్ళు."

నేను నవ్వాను.

ఎందుకు నవ్వుతున్నానో అర్థం కాక తలఎత్తింది.

"బావుంది. చాలా బాగుంది. పెళ్ళయిన ఆరునెల్లకే కొడుకు నెత్తుకున్న నీవు మంచిదానివి. నిన్ను గాఢంగా ప్రేమించి పెళ్ళి చేసుకోవాలని కలలుగన్న నా తమ్ముడు చెడ్డవాడు" నాలో ఉక్రోషం.

"కాదు కృష్ణ నన్ను ప్రేమించలేదు. కేవలం



## కాయ

భర్తను కొబ్బరి కాయ తెమ్మంది పార్వతి.

"ఎంత సైజు కాయవుండాలి? నా తలకాయంత వుంటే చాలా?" అడిగాడు శంకరం.

"చాలుకానీ అందులో కనీసం పనికొచ్చేది వుందో లేదో చూసుకుని తెండి" అంది పార్వతి.

టి.శంకర్ జయంత్ (వరంగల్)

ప్రేమించినట్టు నటించి నన్నువల్లో వేసుకున్నాడు. నన్ను అనుభవించాక మోజుతీరింది. వదిలేశాడు. నిజానికి మోసపోయింది నేను. పాపాన్నంతా నా మీదికి నెట్టేశారు." జ్యోతిలో అంత ఆవేశం కంగడం ఎప్పుడూ చూడలేదు.

వింటున్న నాకు మతిపోతోంది. ఆమె అల్లుతున్న కట్టు కథలు నాలో ఆవేశాన్ని ఉద్రేకాన్ని పెంచుతున్నాయి. కానీ నా మొండితనం ఇంకేం ఆలోచించనీయటంలేదు.

"అంటే. నా తమ్ముడు, ఆడపిల్లల జీవితాలతో ఆటలాడుకునే రకం అంటావా?"

"మీకు నచ్చదు కానీ, అది నిజం."

"భార్గవతో అక్రమ సంబంధం పెట్టుకున్న నిన్ను చేసుకోలేనన్నాడని వాడినే నీతిలేని వాడిని చేస్తున్నవా? ఇప్పుడు దూరదేశాల్లో వున్నాడుగదా! వచ్చి జవాబెలాగూ ఇవ్వలేడు అని ఇన్ని అభాండాలు వేస్తావా? వాడిని నేను ఈ చేతుల్తో పెంచాను. వాడెలాంటి వాడో నాకు తెలుసు."

"కృష్ణ మోసం చేస్తే, భార్గవ ఆదుకొన్నాడు. మీరు మరీ నేను చెప్పినదాన్ని ఇలా తీసిపారేస్తారని అనుకోలేదు." నిరాశా నిస్పృహలు చోటు చేసుకున్నాయి జ్యోతిలో.

ఎందుకో ఆమె చెబుతున్నవన్నీ వింటున్న నాకు బుర్ర పనిచేయడంలేదు. ఆమె అంత నిర్భయంగా అన్ని విషయాలు చెబుతోందంటే అంతో ఇంతో నిజం వుండకపోతుందా అని కూడా అనిపించింది ఓ క్షణం. మళ్ళీ కిట్టూ మొహం గుర్తుకి వచ్చి కడుపు తరుక్కుపోయింది.

ఆమె చెప్పేది నమ్మే వుద్దేశ్యంలో లేనని నాకు తెలుసు. ఇప్పుడు వాడు లేనప్పుడు వచ్చి ఇన్ని కబుర్లు చెబుతోంది. అప్పుడే వచ్చి ఎందుకు చెప్పలేదు. ఆమాటే అడిగాను.

"మీరు చెప్పినా అర్థం చేసుకోరని తెలుసు. కిట్టూ మీద మీకెంత మమకారముందో తెలుసు. అయినా నన్ను వద్దన్నవాడిని కాళ్ళావేళ్ళాపడి లేక మీ రికమెండేషన్‌తో పెళ్ళి చేసుకోవాలనీ అనిపించలేదు. జీవితం మీదే అసహ్యం వేసిన నాకు ఏమీ చేయాలనిపించలేదు. కేవలం నేను అన్నయ్యలాటి వాడు అన్న మనిషిని పెళ్ళి చేసుకున్నానంటున్నారే కానీ, నిజంగా నా తమ్ముడు ఇంత పనిచేసాడా అని కోపం రావడంలేదు మీకు. కృష్ణతను చేసిన





హోమి

ఒక పత్రిక వంటల పోటీకి ప్రకటన ఇలా ఇచ్చింది:

'మీరు పంపే వంటలతో పాటు ఈ వంటతిని ఇంతవరకూ ఎవరూ చనిపోలేదు' అని హామీపత్రం తప్పనిసరిగా పంపాలి.

టి.శంకర్ జయంత్ (వరంగల్)

తప్పు బయట పడుతుందన్న భయంతోనే పారిపోయాడంటే మీకు కోపం రావచ్చు. ఈ లోకం నన్ను అర్థం చేసుకోలేదు. కనీసం మీరయినా నన్నర్థం చేసుకుని ఆదరిస్తారనుకున్నాను. అందుకే ఆలస్యమయినా కూడా ఈ నిజాన్ని మీకు చెప్పి నాగుండె బరువునీ, మీ అనుమానాల్ని తీర్చేయాలనుకున్నాను. మీకంత అనుమానంగా వుంటే కృష్ణ గురించి వాకబు చేయండి అక్కడ ఎంతమందితో కలుకుతున్నాడో తెలుస్తుంది..."

అంత వరకూ నాలో నిండిన ఆవేశం వెల్లువెత్తుతున్న సమయంలో ఆమె అన్న మాటలు నా సహనాన్ని పరీక్షకు పెట్టాయి.

"ఐ సే యూ, గెట్ అవుట్." గేటువైపు చెయ్యి చూపించాను.

ఆమె నా ముందు వుండటం భరించలేకపోతున్నాను. అసలింత సేపు ఆమెతో మాట్లాడటమే నా తప్పనిపించింది. ఆమె ఎంతకీ కదలలేదు.

నేనే లోపలికి వచ్చేసాను ఆమెని అక్కడే వదిలి.

షోకేస్‌లో వున్న, మూడేళ్ళ బాబుగా నా వళ్ళో పెరిగిన కిట్టూ ఫోటోని గుండెల కదుముకున్నాను. 'మాసాబ్ బాబూ నీ మీద ఎన్ని అభాండాలు వేస్తోందో, ఎవరేమన్నా నీ గురించి నాకు తెలుసు' నా గుండెల్లోంచి కారిన కన్నీరు కంట్లోంచి రెండు బొట్లుగా రాలింది.

గేటు దగ్గర ఏదో కారు ఆగింది. తొంగి చూసాను.

అందులోంచి ఒక యువకుడు దిగాడు. చాలా సేపటికి అతను భార్గవ అని గుర్తుపట్టాను.

జ్యోతి ఇంకా దిగాలుగా కూర్చున్న చోటే వుండిపోయింది.

భార్గవ చేతిని విడిపించుకుని, "మమ్మీ, మమ్మీ..." అంటూ ముందుకురికి వస్తున్నాడు. వారి మూడేళ్ళ కొడుకు. కాదు... ఎవరది? అదేమిటి? కిట్టూ, నా కిట్టూ. నా చేతిలోని ఫోటోలోంచి జీవం పోసుకుని పరిగెడుతున్నాడా?

దగ్గరగా వచ్చేస్తున్న బాబు కిట్టూ నోట్లోంచి వూడిపడ్డట్టుగా వున్నాడు.

నా కళ్ళు చెమరుస్తున్నాయి.

ఇది కలా! నిజమా!

నిశ్చలంగా కూర్చున్న వాళ్ళని మళ్ళీ చూసాను నేను. చిలిపిగా నవ్వాడు.

నా కిట్టూ నవ్వినట్లే వుంది.

ఇద్దరూ చేతులు పట్టుకుని గేటుదాకా వెళ్ళారు. భారంగా వెనుదిరుగుతున్నారు.

వెళ్ళిపోతున్నారు.

అంతే ఒక్క అంగలో నేను వారి దగ్గరికి చేరుకున్నాను.

అయోమయపడుతున్న నన్ను ఆశ్చర్యంగా చూసారు ముగ్గురూ!

బాబువైపు చేతులు చాచాను.

జ్యోతి ముఖం కోటి వెలుగులతో ఆనందం నిండుకుంది.

"కిట్టూ, ఆంటీ దగ్గరికి వెళ్ళమ్మా." జ్యోతి చెప్పింది కొడుక్కి.


అయితే కొడుక్కి పేరుకూడా తండ్రే పెట్టాడన్నమాట భార్గవ.

దగ్గరికి వచ్చిన బాబుని నా కిట్టూ కొడుకుని తనివితీరా కౌగిలిలో బంధించాను.

భార్గవ వైపు చూసాను. జ్యోతి చేతిని పట్టుకుని వున్నాడు చిర్నవ్వుతో.

భార్గవ ఔన్నత్యం ముందు నా ఔన్నత్యం చిన్నబోయింది.

*

daCunha/AS/35/85 TL (R)